**ఈ పాలసీలో, పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలోని పెట్టుబడి రిస్క్ పాలసీదారునిచే భరించబడుతుంది.**

''ఒప్పందం మొదటి ఐదు సంవత్సరాలలో యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులు ఏవిధముగా నగదుగా (లిక్విడిటి) అందించవు. ఐదో సంవత్సరం ముగింపు వరకు యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులలో పెట్టిన డబ్బు పెట్టుబడులను పూర్తిగా లేదా పాక్షికంగా అప్పగించుకునే లేదా విడిపించుకునే వీలు పాలసీదారులకు ఉండదు''

## ఎస్‌బిఐ లైఫ్ – స్మార్ట్ ఎలీట్ ఎందుకు?

మీ ఆకాంక్షలు మీరు జీవితంలో అత్యుత్తమమైన మరియు అత్యధికంగా సాధించుకునేందుకు సహాయపడతాయి. **ఎస్‌బిఐ లైఫ్ – స్మార్ట్ ఎలీట్** అనేది వ్యక్తిగత, యూనిట్–లింక్డ్, నాన్–పార్టిసిపేటింగ్, జీవిత బీమా ఉత్పత్తి. ఇది మీ ఆర్థిక పెట్టుబడుల నుంచి అధికంగా పొందేందుకు తోడ్పడుతుంది. ఇక ఈ విధంగా మీరు మార్కెట్ లింక్డ్ రాబడులతో మీ కలలను సాధించుకునే స్వేచ్ఛ ఆనందాన్ని పొందుతూ, మీ ఆత్మీయుల భవిష్యత్తును కాపాడుకోవచ్చు.


- **భద్రత:** మీ సౌకర్యం ప్రకారం పరిమిత వ్యవధి లేదా ఒక చెల్లింపుతో ప్రీమియమ్స్ చెల్లించి మరియు పాలసీ వ్యవధి కొనసాగుతున్నంత వరకు లాభాలను ఆనందించండి.
- **రెండు భద్రత ఎంపికలు :** గోల్డ్ ఎంపిక మరియు ప్లాటినం ఎంపిక; అంతర్నిర్మిత 'ఎక్సిడెంటల్ బెనిఫిట్'తో, ఇది ఎక్సిడెంటల్ డెథ్ లేదా ఎక్సిడెంటల్ టోటల్ అండ్ పర్మనెంట్ డిసెబిలిటి (ఎక్సిడెంటల్ టిపిడి)కి అదనపు భద్రత అందిస్తుంది.
- 8 వైవిధ్యమైన ఫండ్ ఎంపికలలో పెట్టుబడి పెట్టండి మరియు మీ సౌలభ్యం ప్రకారం వాటిని నిర్వహించండి.
- మార్పు మరియు ప్రీమియం పునఃనిర్దేశిత సదుపాయాలు, మీ పెట్టుబడులను చురుకుగా నిర్వహించుకునే శక్తిని అందిస్తాయి.
- 6వ పాలసీ సంవత్సరం నుంచి **ప్రీమియం కేటాయింపు ఛార్జీలు ఉండవు,** ఈ విధంగా మీ ఫండ్ విలువను పెంపొందిస్తుంది
- **ద్రవ్యత :** 6వ పాలసీ సంవత్సరం నుంచి పాక్షికంగా విడిపించుకోవడం ద్వారా అనూహ్యమైన ఖర్చుల పట్ల శ్రద్ధ వహించవచ్చు.
- **పన్నులాభాలను పొందండి***

*పన్ను లాభాలు ఆదాయం పన్ను నియమాల ప్రకారం ఉంటాయి మరియు సమయ సమయానికి మార్పుకు లోబడి ఉంటాయి. మరింత సమాచారం కోసం దయచేసి మీ పన్ను సలహాదారున్ని సంప్రదించండి.


## ఉదాహరణ

| శ్రీ. మెహ్రాగారు ఎస్‌బిఐ లైఫ్-స్మార్ట్ ఎలీట్ పాలసీని తీసుకున్నారు. వివరాలు దిగువ విధంగా ఉంటాయి: | | |
|---|---|---|
| వయసు: 30 సంవత్సరాలు | ప్లాన్ రకం: పరిమిత ప్రీమియం<br>ఫ్రీక్వెన్సీ: సంవత్సరానికి | పాలసీ వ్యవధి: 20 సంవత్సరాలు<br>ప్రీమియం చెల్లింపు వ్యవధి (పిపిటి): 10 సంవత్సరాలు |
| ప్రీమియం: ₹5,00,000 ప్ర.సం. | ప్రాథమిక బీమా రాశి: ₹35,00,000<br>ప్లాన్ ఎంపిక – గోల్డ్ ఎంపిక | ఫండ్: 100% ఈక్విటి ఎలీట్ ఫండ్ II |

1. **మెచ్యూరిటీ లాభం :** మెచ్యూరిటీ తేది నాడు, మెచ్యూరిటీ లాభం, హామీపూరిత పెట్టుబడి రాబడుల ఆధారంగా, దిగువ ప్రకారం ఉంటుంది :




2. **మరణ ప్రయోజనం :** ఒకవేళ దురదృష్టవశాత్తున 10వ పాలసీ సంవత్సరం ముగింపులో మెహ్రాగారు మరణిస్తే, మృత్యువు లాభం, అంచనా పెట్టుబడుల ఆధారంగా, దిగువ విధంగా ఉంటుంది:




^^ఫండ్ విలువ/మరణ ప్రయోజనం అంకెలు ఉదాహరణ కోసం మరియు ఆరోగ్యవంతమైన జీవిత కోసం. పైన పేర్కొన్న రాబడులు @4% మరియు @8% ప్ర.సం. విధంగా ఊహించిన ధరలు, వర్తించిన అన్ని ఛార్జీలను పరిగణలోకి తీసుకున్న తర్వాత ఉదాహరణ సూచికలు మాత్రమే అని దయచేసి గమనించండి. వీటికి హామీ ఉండదు మరియు ఇవి రాబడులకు ఎగువ లేదా దిగువ పరిమితులు కావు. యూనిట్ అనుసంధానమైన జీవిత బీమా ఉత్పత్తులు మార్కెట్ రిస్కులకు లోబడి ఉంటాయి. ఈ కాంట్రాక్ట్ క్రింద ప్రతిపాదించబడుతున్న రకరకాల ఫండ్స్, ఫండ్ యొక్క పేర్లేగానీ, ఈ పథకాల యొక్క నాణ్యతను, వాటికి భవిష్యత్తులోగల అవకాశాలను లేదా రాబడులను సూచించవు. మరింత సమాచారం కోసం దయచేసి మీ పాలసీకి ప్రత్యేకమైన లాభాల ఉదాహరణను అడగండి.

## ప్లాన్ వివరాలు

| | | | |
|---|---|---|---|
| ప్రవేశ వయసు[1] | **కనీసం :** 18 సంవత్సరాలు | **గరిష్ఠం :**<br>పరిమితమైన ప్రీమియం ప్లాన్ కోసం : 55 సంవత్సరాలు<br>సింగిల్ ప్రీమియం ప్లాన్ కోసం : 60 సంవత్సరాలు | |
| మెచ్యూరిటీ నాటికి గరిష్ట వయసు[1] | 65 సంవత్సరాలు | | |
| ప్లాన్ విధానం | పరిమితమైన ప్రీమియం/సింగిల్ ప్రీమియం | | |
| ప్రీమియం చెల్లించే వ్యవధి (పిపిటి) మరియు దానికి సంబంధించిన పాలసీ వ్యవధి (పిటి) | **ప్లాన్ విధానం** | **పాలసీ వ్యవధి (సంవత్సరాలు)** | **ప్రీమియం చెల్లించే వ్యవధి (సంవత్సరాలు)** |
| | **పరిమిత ప్రీమియం చెల్లించే వ్యవధి (ఎల్‌పిపిటి)** | 10 నుంచి 30 (రెండింటినీ కలుపుకుని) | 7 |
| | | 12 నుంచి 30 (రెండింటినీ కలుపుకుని) | 10 |
| | | 15 నుంచి 30 (రెండింటినీ కలుపుకుని) | 12 |
| | **సింగిల్ ప్రీమియం** | 5 నుంచి 30 సంవత్సరాలు (రెండింటినీ కలుపుకుని) | పాలసీ ప్రారంభంలో ఒక్కసారి చెల్లింపు |
| ప్రీమియం ఫ్రీక్వెన్సీ | సింగిల్ / సంవత్సరానికి / ఆరు-నెలలకు / మూడు నెలలకు / నెలనెలకు | | |
| ప్రీమియం మొత్తం (₹100 గుణాంకాలలో) | **ప్లాన్ విధానం** | **కనీసం (₹)** | **గరిష్టం (₹)** |
| | | సంవత్సరానికి : ₹2,50,000 | పరిమితి లేదు, బోర్డ్ ఆమోదించిన అండర్‌రైటింగ్ పాలసీ ప్రకారం ఉంటుంది |
| | | ఆరు-నెలలకు : ₹1,25,000 | |
| | | మూడు నెలలకు : ₹62,500 | |
| | | నెలనెలకు : ₹21,000 | |
| | **సింగిల్ ప్రీమియం** | ₹2,50,000 | |
| మూల బీమా రాశి | **ప్లాన్ విధానం** | **మూల బీమా రాశి** | |
| | **పరిమిత ప్రీమియం చెల్లించే వ్యవధి (ఎల్‌పిపిటి)** | 7 x వార్షిక ప్రీమియం[2] | |
| | **సింగిల్ ప్రీమియం** | 1.25 x సింగిల్ ప్రీమియం | |

[1]ఈ డాక్యుమెంట్‌లో పేర్కొనబడిన వయస్సు చివరి పుట్టిన రోజు నాటిది.
[2]వార్షిక ప్రీమియం వర్తించే పన్నుల మినహాయింపుతో సంవత్సరానికి చెల్లించవలసిన ప్రీమియం మొత్తం.

'ప్రీమియం కేటాయింపు ఛార్జీలు', 'పాలసీ కార్యనిర్వహణ ఛార్జీలు', 'ఫండ్ నిర్వహణ ఛార్జీలు', ఇలాంటి మొదలగు ఛార్జీలను తగ్గించుకోవడం జరుగుతుంది. ఐఆర్‌డిఏఐ ముందస్తు ఆమోదం మేరకు ప్రీమియం కేటాయింపు ఛార్జీలు మరియు మోర్టాలిటీ ఛార్జీలు మినహా అన్ని ఛార్జీలు మార్పుకు లోబడి ఉంటాయి.
ఛార్జీల పూర్తి జాబిత మరియు అవి పనిచేసే విధానం గురించి, దయచేసి అమ్మకాల బ్రోచర్ చూడండి.
మొదటి 5 పాలసీ సంవత్సరాలలో అప్పగింత అభ్యర్థన ఉంటే, ఫండ్ విలువను 6వ పాలసీ సంవత్సరం మొదటి పని రోజున చెల్లించడం జరుగుతుంది. అప్పగింత అభ్యర్థన 5 పాలసీ సంవత్సరాల తర్వాత ఉంటే, ఫండ్ విలువను వెంటనే చెల్లించడం జరుగుతుంది.

## తగ్గింపుల నిషేధం

**సమయ సమయాలకు సవరించబడిన బీమా చట్టం, 1938 సెక్షన్ 41 :**

అ) ఏ వ్యక్తి, భారతదేశంలోని జీవితాలకు లేదా ఆస్తికి సంబంధించి ఏరకమైన ప్రమాదాలను గురించి ఒక బీమా తీసుకునేందుకు లేదా పునరుద్ధరించేందుకు లేదా కొనసాగించేందుకు ప్రేరేపణగా చెల్లించదగిన కమిషన్ మొత్తంలో లేదా భాగంలో ఏ తగ్గింపును గానీ లేదా పాలసీపై చూపించబడిన ప్రీమియం యొక్క ఏ తగ్గింపునుగానీ ఏ వ్యక్తికి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ అనుమతించరాదు లేదా అనుమతించేందుకు ప్రతిపాదించరాదు, అలాగే పాలసీని తీసుకుంటున్న లేదా పునరుద్ధరించుకుంటున్న లేదా కొనసాగిస్తున్న ఏ వ్యక్తి, బీమా చేసే వ్యక్తి ప్రచురించబడిన ప్రాస్పెక్టస్ లేదా పట్టికల ప్రకారం అనుమతించ బడే తగ్గింపు తప్ప, ఏ తగ్గింపును స్వీకరించరాదు.

ఆ) ఈ సెక్షన్ అనుసరించడంలో ఏదైనా వ్యక్తి తప్పు చేస్తే, అలాంటి వ్యక్తికి పది లక్షల రూపాయల వరకు జరిమాన విధించడం జరగవచ్చు.

**Toll-free No.:** 1800 267 9090 | SMS **'LIBERATE'** to 56161 | **Email:** info@sbilife.co.in | **Web:** www.sbilife.co.in
(Between 9.00 am & 9.00 pm)

ఎస్‌బిఐ లైఫ్ – స్మార్ట్ ఎలీట్ ఒక వ్యక్తిగత, యూనిట్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, లైఫ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తి.

**దురుద్దేశమైన ఫోన్ కాల్స్ మరియు ఊహాజనితమైన/మోసపూరితమైన ఆఫర్స్‌తో జాగ్రత్తగా ఉండండి.**
ఇన్సూరెన్స్ పాలసీల అమ్మకం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియం పెట్టుబడి వంటి ప్రక్రియలలో IRDAI ప్రమేయం కలుగచేసుకోదు. అటువంటి ఫోన్ కాల్స్ అందుకున్న ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందని మనవి.

యూనిట్ ఆధారిత లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలో చెల్లించిన ప్రీమియం, క్యాపిటల్ మార్కెట్లకు సంబంధించిన పెట్టుబడి ప్రమాదాలకు లోబడి ఉంటాయి మరియు ఫండ్ యొక్క పనితీరు, క్యాపిటల్ మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలను బట్టి, యూనిట్ల యొక్క ఎన్ఎవి పైకి వెళ్ళవచ్చు లేదా కిందకు రావచ్చు. బీమా చేసిన వారే అతని/ఆమె నిర్ణయానికి బాధ్యులు. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కం. లి. ఇన్సూరెన్స్ కంపెనీ యొక్క పేరు మరియు ఎస్‌బిఐ లైఫ్ – స్మార్ట్ ఎలీట్ యూనిట్ లింక్డ్ ఆధారిత లైఫ్ ఇన్సూరెన్స్ కాంట్రాక్ట్ యొక్క పేరు మాత్రమేగానీ, కాంట్రాక్ట్ యొక్క నాణ్యతను, దాని భవిష్యత్తులోని అవకాశాలను, రాబడులను ఏ విధంగానూ, సూచించవు. దయచేసి సంబంధిత ప్రమాదాలను, వర్తించే ఛార్జీలను మీ ఇన్సూరెన్స్ సలహాదారుని లేదా మధ్యవర్తి నుండి లేదా బీమా చేస్తున్న వారు ఇచ్చే పాలసీ పత్రం నుండి తెలుసుకోండి. ఈ కాంట్రాక్ట్ క్రింద ప్రతిపాదించబడుతున్న రకరకాల ఫండ్స్, ఫండ్ యొక్క పేర్లేగానీ, ఈ పథకాల యొక్క నాణ్యతను, వాటికి భవిష్యత్తులోగల అవకాశాలను మరియు రాబడులను ఏ విధంగానూ సూచించవు. ఫండ్ గతంలోని కార్యచరణ భవిష్యత్తు కార్యచరణకు సూచిక కాదు. ఈ పాలసీ కింద చెల్లించే లాభాలన్ని సమయ సమయాలకు వర్తించే పన్ను చట్టాలు మరియు ఆర్థిక అంశాలకు లోబడి ఉంటాయి, వివరాల కోసం దయచేసి మీ పన్ను సలహాదారులను సంప్రదించండి. ప్రమాదాంశాలు, నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాలకోసం దయచేసి విక్రయాన్ని ముగించేందుకు ముందు, సేల్స్ బ్రోచర్‌ని శ్రద్ధగా చదవండి. పైన పేర్కొన్న వ్యాపార చిహ్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాది మరియు లైసెన్స్ కింద ఎస్‌బిఐ లైఫ్ ద్వారా వాడడం జరుగుతుంది. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్. రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ ఆఫీస్ : నటరాజ్, ఎమ్. వి. రోడ్ అండ్ వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే జంక్షన్, అంధేరి (తూర్పు), ముంబయి-400 069.

**IRDAI** రిజిస్టర్డ్ నం. **111** | CIN: L99999MH2000PLC129113.

NW/53/ver1/12/21/SP/TEL